# ఆవకాయ సూత్రం

వి. భాగేశ్వరరావు

మండువేసంగి. ఆ చెవిగాడ్పులు ఈ చెవికి కొడ్తున్నాయి. రోహిణీ కార్తెకు రోళ్లు బ్రద్దలయ్యే రోజులు. రోడ్లమీద క్రొత్త ఆవకాయ పెచ్చులు, మామిడిపండ్ల తొక్కలు, ఎంగిలి ఆకులు, అక్కడక్కడ అడ్డగాడిదలు కన్పట్టే కాలం. వేరేకాపురం పెట్టినకోడళ్ళు ఆలస్యంగా ఆవకాయలు పెట్టేరోజులు.

రామక్రిష్ణ ఎం. ఎస్సి! పాసయ్యి మారేజి మంచిదనే రోజులు కనుక తనతో చదువుకున్న శ్యామలను వివాహం చేసుకున్నాడు. శ్యామల బి. ఎస్సి. పాసయింది. రామక్రిష్ణకి పట్టణంలో ఉద్యోగం కాగానే, వేరేకాపురంఅంటేఉపరిసన్యాసమని తెలియక పట్టణంలో ఓయిల్లు తీసుకొని భార్యతో కాపురం పెట్టేడు.

ఎం. ఎస్‌సి. లు, బియస్‌సి. లు అంటే పాసయ్యేరేగాని ఒకరికీ సంసారం దిద్దుకోవడం యిసుమంతైనా తెలీదు పాపం. ఇంతకూ వారితప్పేమీ లేదు లెండి. ఆడపిల్లలకు చదువు కావాలీ అంటె ఆంగ్లం నేర్పించి, అంట్లు అంటే ఏమిటో, ఆవకాయఅంటే ఏమిటో తెలియకుండా చేసిన తల్లితండ్రుల్ని అనాలి యింతకు.

ఈనూతన కాపురస్థులు యిరుగుపొరుగువారు ఆవకాయ పెట్టుకోవడం చూసి తామూ ఆవకాయ పెట్టాలనే ఆలోచనలో పడ్డారు. కాని దాని సమాచారమేమి తెలీదు. ఏమైతేనేం, ఏదోవిధంగా మామిడి కాయలు సంపాదించి అడ్డదిడ్డంగా కోసి వాట్లో కారం కూరి కుండల్లో కూలేశారు. కుండలు పట్టకపోవడం వల్ల కుండలమీదకూడ పేర్చి, బట్టలు మూశారు.

మరునాడు తెల్లవారకుండా ఆవకాయ చూద్దామని భార్యాభర్తలు తలుపుతీసుకొని గదిలోనికి పోయేటప్పటికి ఏముంది మహాఘోరం! రాత్రి కుండలమీద అడుగు ఎత్తుగా పేర్చిన కాయలు ఇప్పుడు అడుగు లోతునకు పోయాయి. ఇంత ఆప్యాయంగా పెట్టిన ఆవకాయ ఎవరో దొంగిలించారనుకున్నారు.

ఎమ్. ఎస్సీ. ప్యాసయిన రామకృష్ణ వెంటనే పోలీసులకు ఫోను చేసేడు. పోలీసువారు సిద్ధం. "ఏమండీ ఏమిటి హడావిడి? రాత్రి ఆవకాయ ఎత్తుకపోయారా? అహాఁ మీరు ఎన్నికాయలు పెట్టారో, ఇప్పుడు ఎన్నిఉన్నాయో చూసి ఎన్నిపోయేయో ఓ పత్రం రాసి యివ్వండి" అన్నారు సబ్ యిన్స్పెక్టరుగారు. అంతా లెక్కపెట్టగా, పెట్టినకాయలు పెట్టినట్లేఉన్నాయి. పోలీసువారు అది అంతా తమ ప్రభావం అంటూ, తాము వచ్చే జాడ తెలిసి దొంగ తిరిగి అక్కడ



విహాయస విహారం

ఫొటో: కె. నాగలింగేశ్వరరావు, (ఏలూరు)

"నాన్నా ! నువ్వు ఏవూళ్లో పుట్టావు ?"

"విశాఖపట్నంలో"

"అమ్మ?"

"బెజవాడలో"

"నేను ?"

"కర్నూలులో"

"ఐతే—మరి మనం ముగ్గురు ఒకచోట ఎట్లా చేరాం నాన్నా ?"

"రాత్రి పిడుగులు పడుతున్నప్పుడు విన్నావా?"

"లేదు రా ? రాత్రి పడ్డయా?"

"పడటమేమిటి? ఆకాశమే విరిగి మీద పడుతున్నదా అన్నంత చప్పుడుఅయితేను !"

"అలాగా ! అలాంటప్పుడు నన్ను లేపలేదేం - నాకు అసలే పిడుగులు పడుతుంటే నిద్ర కూడా పట్టదు."

* * *

ఉంచి పోయాడని దబాయించి పోయారు.

"అరే! కాయలన్నీ ఉన్నాయి! నిన్న రాత్రి కుండపైకి ఉన్న కాయలు అప్పుడే తెల్లవారేలోగా లోనకు దించుకొనిపోవడానికి కారణం," అంటూ శ్యామలా రామకృష్ణ లిద్దరు పూర్వం తాము చదివిన పుస్తకాలు తిరగ మరగ వేసి బూజులుదులపటం మొదలుపెట్టారు. చటాలున శ్యామల పరుగున వచ్చి "ఏమండోయ్! తెలిసింది! తెలిసింది! తెలిసింది!" అని కేకలు మొదలు పెట్టింది".

"ఇంకేముంది మనం యీయిల్లు వదిలిపోవాలి" అంటూ కుర్చీలో కూలబడింది. "ఆఁ ఆఁఆఁ" అంటూ కంగారుగా గంతులేస్తున్నారు భర్త గారు. "నిన్న బంగాళాఖాతంలో డిప్రెషన్ కనబడిందట. అందుచేత తుఫాను రావచ్చుని రేడియోలో చెప్పేడు." అని శ్యామల తిరిగి మొదలుపెట్టింది. "అలాగే ఆవకాయ కుండల్లో డిప్రెషన్ వచ్చింది. తుఫాను తప్పదు" అంటూ తన పెద్ద చదువుల తెలివిని పెదవుల నుండి విడుదల చేసింది.

ఈలోగా రామకృష్ణ క్రిందా మీదా పడి ఏనాటిదో "ఆర్కిమెడీసు సూత్రం జ్ఞప్తికి రావటం వల్ల "తుఫానుగాదు నీ బుఱ్ఱ కాదు" అంటూ సగర్వంగా మొదలు పెట్టాడు. "అసలు అది ఆవకాయ సూత్రం అంటారు" అన్నాడు అధిక బుద్ధిమంతుడు అమితంగా చదువుకోవడంవల్ల.

విభ్రాంతితో "అదేమండి, మీరెల్లాగా రెండు ఆకులు ఎక్కువ చదువుకొన్నారు. రిసెర్చిలా ఉంది చెప్పండి" అంది శ్యామల. అనడమే తడవుగా మొదలు పెట్టాడు రామకృష్ణ. "రాత్రివేళ కుండల నిండా కారం కూరిన కాయలు, కుండల మీదనరకుకూడా కూరేస్తే రాత్రివేళ కుండలు వ్యాకోచించును. అట్లు వ్యాకోచించిన కుండల వైశాల్యము, దొంగలు ఎత్తుకపోయారనుకొనబడు కాయలు ఆక్రమించు దానికి సమానము అని మన ఆర్కిమెడీసు ఏదో చెప్పాడు.

అంటూ దండలు చరుచుకొంటూ ఏదో గ్యాస్ కొట్టాడు రామకృష్ణ. వారి తెలివితేటలు వారే మెచ్చుకోవాలి పాపం. ఇంతకూ అది ఆవకాయ కుండల్లో తుఫానో లేక ఆవకాయసూత్రమో చదువరులకే విశదము. ★

కేసరి రత్నత్రయము

లోధ్ర

గర్భాశయరోగ నివారిణి

స్త్రీలకు గలుగు బుతుశూలం, బహిష్టు కాకుండుట, అకాల బహిష్టు, తెల్లబట్ట గాను తక్కువగాను పోవుట, కుసుమ రోగము సంతాన హీనత, గర్భహీనత, మలబద్ధము, మూత్రకోశము, కీళ్ళనొప్పులు, అరికాళ్లు, అరచేతులు మంట మొదలగు స్త్రీ మర్మవ్యాధులను బాపును

అమృత

రక్తశుద్ధి ప్రదానకము

ఇది రక్తహీనత, మూత్రపిండము, అజీర్ణము, కీళ్ల నొప్పులు, నిస్సారతనము, మేహ ప్రమేహములు, సుఖవ్యాధులు, దిబ్బ తుప, కడుపులోమంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతిని ముఖమునకు తేజస్సును యిచ్చును.

అర్క

సర్వజ్వర నివారిణి

ఆహార, విహారంబులవలన గోష్ఠంబుల వలన ఆశ్రయమైనట్టి క్రిమికీటములు చేరి పలువిధములైన జ్వరములు సంభవించుచున్నవి. చలిజ్వరము, పిత్తజ్వరము కఫజ్వరము, సన్నిపాతజ్వరము మరి యితర విషమజ్వరములను, కడుపులో ప్లీహమును జ్వరగడ్డను కుదుర్చును

కేసరి కుటీరం

లిమిటెడ్

రాయపేట : మద్రాసు-14

తెనుగుజిల్లాలకు, హైదరాబాదు ఏజంట్లు

శ్రీ సీతారాం జనరల్ స్టోర్సు

విజయవాడ, సికింద్రాబాదు